


టోల్ గేట్ సిబ్బందితో గొడవ పడుతున్న దృశ్యం



కలెక్టర్ నారాయణ రెడ్డి

# టోల్ సిబ్బందిపై దాడి

- ప్రభుత్వ ఉద్యోగి తీరుపై సర్వత్ర ఆగ్రహం
- చర్యలు తీసుకుంటామన్న కలెక్టర్
- కలెక్టరే దాడికి దిగినట్లు ఆర్టీవిలో ప్రసారం
- తీవ్రంగా స్పందించిన కలెక్టర్ నారాయణ రెడ్డి

ఆంధ్ర ప్రభ, రంగారెడ్డి జిల్లా ప్రతినిధి: రాజేంద్రనగర్ టోల్ గెట్ సిబ్బంది పై రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో పనిచేసే ఉద్యోగి హుస్సేన్ సిద్ధికి దాడి చేసిన విషయం సర్వత్రా చర్చకు దారితీసింది. ఔటర్ రింగ్ రోడ్డు ఎగ్జిట్ 17 రాజేంద్రనగర్ వద్ద బుధవారం టోల్ రుసుము అడిగినందుకు సిబ్బందిపై ప్రభుత్వ ఉద్యోగి అయి ఉండి దాడి చేయడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా పని చేసే ఉద్యోగి హుస్సేన్ సిద్ధికి, అతడి కుటుంబ సభ్యులతో కలిసి కారు లో ప్రయాణం చేస్తూ బుధవారం రాజేంద్రనగర్ ఔటర్ రింగ్ రోడ్డు ఎగ్జిట్ 17 వద్దకు చేరుకున్నారు. హుస్సేన్ సిద్ధికి తన ఐడీ కార్డు చూపించి టోల్ మినహాయింపు కోరారు. అయితే ఆ శాఖకు మినహాయింపు లేకపోవడంతో టోల్ సిబ్బంది డబ్బులు చెల్లించాలని కోరారు. దీంతో ఆగ్రహానికి గురైన హుస్సేన్ సిద్ధికి, అతడి కుటుంబ సభ్యులు టోల్ సిబ్బందిపై దాడికి పాల్పడ్డారు. వారిని ఆపేందుకు ప్రయత్నించిన ఇతరులపైనా దాడి చేశారు.కాగా టోల్ సిబ్బంది పై రంగారెడ్డి జిల్లా కలెక్టర్ దాడి కి పాల్పడినట్లు ఆర్ టీవీ లో ప్రచారం కావడంతో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సీ నారాయణ రెడ్డి తీవ్రంగా స్పందించారు.సిబ్బంది పై దాడికి సంబంధం లేదు రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ సమీపంలోని టోల్ సిబ్బందిపై రెచ్చిపోయిన రంగారెడ్డి కలెక్టర్ అని ఆర్ టీ వీ లో ప్రసారమైన విషయంపై జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి స్పందిస్తూ రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ సమీపంలోని రాజేంద్రనగర్ ఎగ్జిట్-17 వద్ద టోల్ సిబ్బంది పై జరిగిన దాడికి తనకు ఎలాంటి సంబంధం లేదని ఇలాంటి తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేసిన వారిని గుర్తించి వారిపై చట్టంపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఇలాంటి తప్పుడు ప్రచారాలు ఇకముందు పునరావృత్తం కాకుండ చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు.

## గాలికుంటు వ్యాధి
# నివారణకు ప్రత్యేక చర్యలు

- మండల పశువైద్యాధికారి డాక్టర్ పద్మిని



కొండపూర్‌లో గేదెలకు వ్యాక్సినేషన్ చేయిస్తున్న పశువైద్యాధికారి పద్మిని

ఘట్ కేసర్, ఏప్రిల్ 17 (ఆంధ్రప్రభ) : పశువులను గాలికుంటు వ్యాధుల నుండి రక్షించేందుకు గాను ప్రత్యేక వ్యాక్సినేషన్ కార్యక్రమం చేపట్టినట్లు మండల పశు వైద్యాధికారి డాక్టర్ పద్మిని తెలిపారు. ఘట్ కేసర్ మున్సిపాలిటీ కొండాపూర్, ఎదులాబాద్ గ్రామాలలోని 38 ఆవులు, 150 గేదెలకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేశారు. ఘట్ కేసర్ మండలంలో 3984 గేదెలు, 1881 ఆవులు ఉన్నట్లు చెప్పారు. నెల రోజులలో 100శాతం టీకాలు కార్యక్రమాన్ని పూర్తి చేయనున్నట్లు తెలిపారు. గాలి కుంటూ వ్యాధి కారణంగా పశువులలో ఆరోగ్యం క్షణించి పాల దిగుబడితోపాటు పనులకు అంతరాయం కలిగి రైతులు ఆర్థికంగా నష్టాలకు గురయ్యే అవకాశం ఉందని చెప్పారు. పశువులలో గాలికుంటు వ్యాధి తగలకుండా ముందస్తు జాగ్రత్తలో భాగంగా టీకాలు వేస్తున్నట్లు చెప్పారు. ఈ అవకాశాన్ని ప్రతి రైతు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.





శామీర్‌పేటలో అంగన్వాడీ కేంద్రాన్ని, ప్రైమరీ స్కూల్‌ను తనిఖీ చేస్తున్న అదనపు కలెక్టర్ రాధికా గుప్తా

# అంగన్వాడీ కేంద్రాలు, ప్రైమరీ స్కూల్స్ తనిఖీ

- మరమత్తులు చేపట్టాలని ఆదేశం
- నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరిక

ఆంధ్రప్రభ ప్రతినిధి, మేడ్చల్ జిల్లా ఏప్రిల్ 17 : మేడ్చల్ జిల్లా శామీర్ పేట కేంద్రంలో గురువారం జిల్లా అదనపు కలెక్టర్ రాధికా గుప్తా పర్యటించారు. పర్యటనలో భాగంగా, ఆమె ఉదయం 8.00 గంటల ప్రాంతంలో శామీర్ పేట్ లోని అంగన్వాడీ కేంద్రాలను, అలాగే, ప్రైమరీ పాఠశాలను తనిఖీ చేశారు. భవనాల పరిస్థితిని పరిశీలిస్తూ, శిథిలావస్థలో ఉన్న అంగన్వాడీ కేంద్రాలకు, ప్రైమరీ స్కూల్‌లకు అవసరమైన మరమ్మత్తులను యుద్ధ ప్రాదిపదికన చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే, అంగన్వాడీ కేంద్రాలు, ప్రైమరీ స్కూల్‌లో విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించేలా చూడాలన్నారు. ఈ విషయాలలో ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదని సంబంధిత అధికారులకు, సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. లేదంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. అదనపు కలెక్టర్ పర్యటనలో స్థానిక మున్సిపల్ కమిషనర్ ఆర్.వెంకట్ గోపాల్, మున్సిపల్ డిప్యూటీ ఈఈ జి.సునీత, జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ మేడ్చల్ సీ.డీ.పీ.వో ఎం.శారద, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# భార్య భర్తలపై దాడి

- ఇద్దరిపై కేసు నమోదు



నిందితులు రాజశేఖర్, విశాల్

ఘట్ కేసర్, ఏప్రిల్ 17 (ఆంధ్రప్రభ) : ఐస్ క్రీంలు కరిగిపోయాయని ఓ దుకాణం యజమాని అతని భార్యపై దాడి చేసి గాయపరిచిన ఘటనలో ఇద్దరి యువకులపై కేసు నమో దు అయిన సంఘటన ఘట్ కేసర్ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. అడ్మిన్ ఎస్ఐ ప్రభాకర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం రాజస్థాన్ కు చెందిన పప్పు రామ్, భార్య శైలు పిల్లలతో కలిసి ఘట్ కేసర్ మున్సిపాలిటీ, అవుషాపూర్‌లో నివాసం ఉంటూ కిరాణ దుకాణం నిర్వహిస్తున్నా డు. బుధవారం సాయంత్రం అవుషాపూర్‌కు చెందిన మచ్చ జయశ్రీ పప్పు రామ్ కిరాణం దుకాణంకు వెళ్లి రూ.20లు ఇచ్చి రెండు ఐస్ క్రీం లు కొనుగోలు చేసింది. గంట తరువాత దుకాణంకు వచ్చి రెండు ఐస్ క్రీంలు కరిగిపోయినట్లు చెప్ప డంతో డబ్బులు తిరిగి ఇచ్చారు. ఇదే విషయాన్ని జయశ్రీ తన కుమారులైన మచ్చ రాజశేఖర్(రాయల్), విశాల్‌లకు చెప్పడంతో వారు వెళ్లి దుకాణంలో ఉన్న పప్పు రామ్ అతని భార్య శైలులపై దాడి చేసి అసభ్యకరంగా ప్రవర్తించి దూషించి నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు మచ్చ రాజశేఖర్, విశాల్‌లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# దాడి చేసినందుకే హత్యకు కుట్ర

- దంపతులతో పాటు మరో నలుగురు దుండగులు రిమాండ్

ఘట్‌కేసర్,ఏప్రిల్ 17 (ఆంధ్రప్రభ): తండ్రి ఆస్తిలో వాటా ఇవ్వకపోగా తమపై దాడి చేశారని పగ పెంచుకుని హత్యకు కుట్ర పన్నిన సోదరి, బావతోపాటు మరో నలుగురిని ఘట్‌కేసర్ పోలీసులు గురువారం రిమాండ్‌కి తరలించారు. ఇన్ స్పెక్టర్ పి. పరశురాం తెలిపిన వివరాల ప్రకారం అంకుషాపూర్‌కు చెందిన బోనాల పెంటయ్య కుమారులైన బోనాల రాజశేఖర్, బోనాల ఈశ్వర్‌లకు ఆయన కుమార్తె లావణ్య అల్లుడు మేడ్చల్ శ్రీనివాస్‌ల మధ్య ఆస్థి తగాధాలు గత కొంత కాలంగా నడుస్తున్నాయి. తండ్రి ఆస్థిలో వాటా ఇచ్చేందుకు అంగీకరించకపోగా దాడికి పాల్పడ్డారని కూతురు, అల్లుడు హత్యకు కుట్రపన్నారు. టోలిచౌకికి చెందిన ఎండీ ఇర్ఫాన్, షేక్ సాహిల్ బాబా, ఎండీ సల్మాన్‌తో పాటు మరో మైనర్ బాలుడికి సుపారీ ఇచ్చి బుధవారం ఉదయం అంకుషాపూర్‌కు పంపించగా అనుమానించిన స్థానికులు పట్టుకోని పోలీసులకు సమాచారం అందించారు. వీరిని అదుపులోకి తీసుకున్న పోలీసులు విచారణ చేపట్టగా గచ్చిబౌలి మసీద్ బండకు చెందిన మేడ్చల్ శ్రీనివాస్ తమను బోనాల ఈశ్వర్ పై దాడి చేయాలని పంపించినట్లు తెలిపారు. వారి ఇంటి లోకేషన్ షేర్ చేసి అతని పోటో పంపాడని తెలిపారు. శ్రీనివాస్ ను అదుపులోకి తీసుకున్న విచారించగా బోనాల రాజశేఖర్, ఈశ్వర్ ల్యాయాన తన భార్య లావణ్య సోదరులని వీరికి గతం నుంచి ఆస్తి తగదాలు ఉన్నాయి. ఇంతకుముందు తన బావమ్మర్ధులు ఈశ్వర్, రాజశేఖర్‌లు తమపై దాడి చేశారని, వారిపై పగతీర్చుకోవడానికే నలుగురు దుండగులతో దాడి చేయించాలనుకున్నానని శ్రీనివాస్ తెలిపారు. బావమ్మర్ధుల హత్యకు కుట్ర పన్ని దుండగులను పంపిన శ్రీనివాస్ అతని భార్య లావణ్య, ఇర్ఫాన్, సల్మాన్. సాహిల్ లను గురువారం సాయంత్రం రిమాండ్‌కు తరలించగా మైనర్ బాలున్ని జువైనల్ హోంకు తరలించి కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## మేడ్చల్ జిల్లాలో
# 19 నుంచి భూ భారతిపై అవగాహన సదస్సులు

ఆంధ్రప్రభ ప్రతినిధి, మేడ్చల్ జిల్లా ఏప్రిల్ 17 : మేడ్చల్ - మల్కాజి గిరి జిల్లాలో ఈ నెల 19 నుంచి భూ భారతి పోర్టల్‌పై అవగాహన సదస్సులు నిర్వహించనున్నారు. ఇందుకు సంభందించి జిల్లా యంత్రాంగం ఏర్పాట్లు చేస్తోంది. అందులో భాగంగా, ఈ నెల 19న మూడు చింతల పల్లిలో, 21న మేడ్చల్ లో, అలాగే 22న శామీర్ పేట్‌లో, 23న మేడిపల్లి లో, 24న కీసరలో, 25న ఘట్కేసర్‌లో, అదేవి ధంగా 26న దుండిగల్ గండిమైస మ్మ మండలంలో అవగాహన సదస్సులు నిర్వహించనున్నారు.

**CHANGE OF NAME**

I, **BOMMALA MURALI KRISHNA**, S/o **BOMMALA NARAYANA RAO** , residing at A=508, Gayatri Classic Apartment, Serilingampally, Lingampally, Rangareddy Telangana, 500019, India, changed my name from **B MURLIKRISHNA** Alias **BOMMALA MURALI KRISHNA** to **BOMMALA MURALI KRISHNA** vide affidavit dated **16.04.2025**, sworn before Notary **J Chirajeevi babu** at hyderabad. Henceforth, I shall be known as **BOMMALA MURALI KRISHNA** for all purposes

**శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్**

నమోదిత కార్యాలయం : 501, సల్‌కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ - 110025
సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్‌సి366027

**వేలం ప్రకటన**

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండ్లు మరియు నోటీసులు ఇచ్చినప్పటికి వారిచే సర్దుబాటు చేయబడలేదు రుణగ్రహీతలందరికి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం వేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలు పొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా ఉ॥11.00గం॥లకు వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీతలతో సహా అందరు ఖాతాదారులు మరియు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

**వేలం తేది : 28 ఏప్రిల్ 2025న ఉ॥11.00గం॥లకు**

| క్ర.సం | శాఖ | ఖాతా నెం. | ఖాతాదారుని పేరు |
|---|---|---|---|
| 1 | జూబ్లీహిల్స్ | 103942512396 | నాసం సుహాసిని |

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.

సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్